# నవభూమి
# హైదరాబాద్

01 మార్చి ,2025 శనివారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in




# గచ్చిబౌలి స్టేడియంలో 'విజ్ఞాన్ వైభవ్' ప్రదర్శన

- ప్రారంభించిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్
- పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 28:** జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం (సైన్స్ డే) సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన "విజ్ఞాన్ వైభవ్-2025" ప్రదర్శన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో కలిసి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ శుక్రవారం ప్రారంభించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీఓ), ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, ది కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన కార్యక్రమం సభా ప్రాంగణంలో భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం, భారతరత్న సీవీ రామన్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిధాని, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని తెలిపారు.

దేశాన్ని రక్షించడంలో మన తెలంగాణ రాష్ట్రం అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థినీ విద్యార్థులకు దేశభక్తి, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్ ఎంతో దోహదం చేస్తాయని తెలియజేశారు. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని, హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలని కేంద్ర మంత్రి రాజనాథ్ సింగ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని, రాకెట్ తయారీ సహా ఆకాశమార్గం వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయని అందుకోసం మీ సహకారం, మద్దతు అవసరమని అన్నారు. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పారు

# శ్రీ ఆదిత్యలో ఘనంగా సైన్స్ ఫెయిర్









**వనస్థలిపురం ఫిబ్రవరి 28 నవభూమి ప్రతినిధి:** డాక్టర్ సీవీ రామన్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ నందు ఫ్యూచర్ ఇన్ వెంటర్స్ ఎక్స్ ఫో - 2025 పేరిట పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ శుక్రవారం జరిగింది. ప్రారంభ కార్యక్రమానికి ఎన్ జి ఆర్ ఐ చీఫ్ సైంటిస్ట్ ప్రొఫెసర్ పివి సుందరరాజు విచ్చేసి సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా కాలనీ ప్రెసిడెంట్, సెక్రటరీ లు మల్ రెడ్డి యాదిరెడ్డి, కంచి కృష్ణ మోహన్ లు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన గుండె నిర్మాణం, కిడ్నీల పనితీరు, ఏఐ రోబోట్, గ్రహ శకలాలు, బుజ్జి కారు, వ్యవసాయ ఉత్పత్తులు మొదలగునవి విశేషంగా ఆకట్టుకున్నాయి. భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్రవేత్తలు గా రాణించాలని ముఖ్య అతిథులు అభిలషించారు. కార్యక్రమంలో సైన్స్ ఫెయిర్ కో ఆర్డినేటర్ మమత, ప్రిన్సిపాల్ సరిత, శ్రీ ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కెఎస్వి సుధాకర్, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు

# పన్ను ఎగవేస్తే ఆస్తుల సీజ్




**హైదరాబాద్, ఫిబ్రవరి 28, నవభూమి ప్రతినిధి-** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ హైదరాబాద్ వాసులకు షాక్ ఇస్తుంది. పన్ను ఎగవేతదారుల భరతం పట్టేందుకు రెడీ అయ్యింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పేరుకుపోయిన పన్ను బకాయిలను వసూలు చేయడంలో భాగంగా కఠిన నిర్ణయాన్ని తీసుకుంది. జిహెచ్ఎంసి అధికారులు మొండి బకాయిదారులపైన కొరడా ఝుళిపిస్తున్నారు. ఆస్తులను సీజ్ చేస్తున్న జీహెచ్ఎంసీ ముందు నోటీసులు జారీ చేసి అప్పటికి స్పందించని వారి ఆస్తులను సీజ్ చేస్తున్నారు. మార్చి 31వ తేదీ ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా 2000 కోట్ల రూపాయలు వసూలు చేయాలనే టార్గెట్ పెట్టుకుని ఆ దిశగా చర్యలు చేపట్టారు జిహెచ్ఎంసి అధికారులు. ఇప్పటివరకు దాదాపు 1500 కోట్లకు పైగా ఆస్తిపన్ను వసూలు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. టార్గెట్ చేరుకోవడానికి అందుకు తగిన ప్లాన్స్ సిద్ధం చేసుకున్నారు. %నూశ్రీంశీ =ముං% "మహా శివరాత్రి నాడు ఆ చారిత్రాత్మక ఆలయంలో.." డిస్ట్రెస్ వారెంట్ నోటీసులు జారీ చేసి స్పెషల్ డ్రైవ్ ఇంకా ఆరు లక్షల రూపాయలకు పైగా బకాయిలు ఉన్నవారికి డిస్ట్రెస్ వారెంట్ నోటీసులు జారీ చేసి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పన్ను వసూళ్లలో వేగం పెంచిన అధికారులు జిహెచ్ఎంసి కి ఆస్తి పన్ను, బకాయి పడ్డ పన్ను చెల్లించని 200 కోట్ల రూపాయల ఆస్తులను సీజ్ చేశారు. ఇక జిహెచ్ఎంసి కి ఆస్తి పన్ను బకాయి పడిన వాటిలో పలు ప్రభుత్వ భవనాలు కూడా ఉన్నాయి. వారికి భారీ మొత్తంలో జరిమానాలు నివాస భవనాల పేరుతో అనుమతి తీసుకుని కమర్షియల్ పర్పస్ లో ఉపయోగిస్తున్న భవనాలు, యజమానుల పైన ప్రత్యేక దృష్టి సారించిన జిహెచ్ఎంసి అధికారులు భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తున్నారు. పన్ను చెల్లించకుండా తప్పించుకునేందుకు డొమెస్టిక్ భవనాల పేరుతో అనుమతులు తీసుకొని కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారి పైన గట్టిగానే దృష్టిపెట్టారు. వన్ టైం సెటిల్మెంట్ కోసం ఎదురుచూస్తున్న బడా పన్నుల చెల్లింపుదారులు ఇదిలా ఉంటే కోట్ల రూపాయల బకాయిలు ఉన్నవారు జిహెచ్ఎంసి వన్ టైం సెటిల్మెంట్ కోసం ఏదైనా అవకాశం ఇస్తుందేమోనని ఆశగా ఎదురుచూస్తున్నారు. మొత్తంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చర్యలకు గ్రేటర్ హైదరాబాద్ వాసులు షాక్ తింటున్నారు. బకాయిలు చెల్లించని మొండి బాకీదారులు ఇప్పుడు జీహెచ్ఎంసీ తీరుతో అలెర్ట్ అవుతున్నారు

# పుప్పాల గూడ అగ్ని ప్రమాదం: ముగ్గురు మృతి

**కుత్బుల్లాపూర్-నవభూమిప్రతినిధి -** పుప్పాల గూడలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాద ఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు పుప్పల్‌గూడలోని పాషా కాలనీలో కిరానా దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లోని కిరాణా షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి తీవ్ర రూపం దాల్చాయి. అగ్ని ప్రమాదంలో పేలిన మూడు గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. దీంతో ఆ ప్రాంత వాసులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు భారీ మంటల కారణంగా పరిసర ప్రాంతాలన్నీ పొగతో నిండిపోయాయి. మంటల వల్ల ఏర్పడిన భారీ పొగ కారణంగా ఊపిరాడక ముగ్గురు మృతి చెందారు. మృతి చెందిన వారిని సిజిరా ఖాటూన్(7) జమీలాఖాతూన్(70), సహానా ఖాతూన్(40) గా గుర్తించారు.మరో ఐదుగురిని ఫైర్ సిబ్బంది కాపాడారు. ఆ ఐదుగురిలో ఇద్దరికి ఫ్రాక్చర్ అయింది. దీంతో వారిని వెంటనేఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు విచారణ ప్రారంభించారు

# నిజాంపేట్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్

- అక్రమణలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం

9

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 28:(నవభూమి ప్రతినిధి)-** నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్ ప్రక్కనే ఉన్న 2023లో డంపింగ్ యార్డ్ గ్రేడ్ ని ఫినిక్స్ కంపెనీప్రస్తుతం ఎక్సెల్ల ప్రాపర్టీ సుప్రీంకోర్టులో తీర్పు అనుకూలంగా వచ్చిందని కూల్చివేయడమే కాకుండా, స్వాధీనం చేసుకోవడం ఇప్పటికి కూడా ఆటంకాలు కల్పించడంపై నిజాంపేట్ కార్పొరేషన్ నుండి పలు ఫిర్యాదులు హైడ్రా కమిషనర్కు రావడంపై ఈరోజు హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్ డంపింగ్ యార్డ్ గ్రేవి రెవెన్యూ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించడమే కాకుండా సర్వే నెంబర్ 57 కూకట్పల్లిలో చూపిస్తూ గతంలో దేశ్పాండే ప్రస్తుతం ఎక్సెల్ లో ప్రాపర్టీ సంస్థ గాజులరామారం సర్వేనెంబర్ 307 లో ఆక్రమించుకొని సరైన అనుమతులు లేకుండా కొండలను చదివించడానికి కూడా పరిశీలించడమే కాకుండా,

## ఫేక్ న్యూస్‌ను ఖండించిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూలు ఫిబ్రవరి 28, నవభూమి ప్రతినిధి-** ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో ఎనిమిది మందిలో ఐదుగురి మృతదేహాలు లభ్యమైనట్లు శుక్రవారం సాయంత్రం పలు మీడియా ఛానెల్ ల లో, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఖండించారు. కొద్ది సేపటి క్రితం జిల్లా కలెక్టర్ ఎస్పీతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ... ప్రమాదం పై వైరల్ అవుతున్న సమాచారం తప్పుడు సమాచారం అని కలెక్టర్ తెలిపారు.మీడియా మిత్రులు గమనించాలని కోరారు. రెస్క్యూ ఆపరేషన్ ఇంకా జరుగుతుందని ఏమైనా సమాచారం ఉంటే డిపిఆర్ఓ ద్వారా తెలియజేస్తామని .తప్పుడు సమాచారం ప్రచారం చేయొద్దని కోరారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ మృతి

### 2 లక్షల రూపాయలు బిల్లు చెల్లించి మృతదేహాన్ని తీసుకెళ్లాలని డిమాండ్

### ఆసుపత్రి ముందు బైఠాయించి మృతురాలి కుటుంబ సభ్యుల ఆందోళన



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 28, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి ఓమ్ని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ మృతి చెందింది. కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓమ్ని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈశ్వరి దేవి శుక్రవారం గుండెపోటు రావడం తో మృతి చెందినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తీసుకొని వెళ్లేందుకు కుటుంబ సభ్యులు ఆసుపత్రి యాజమాన్యాన్ని అనుమతిని కోరారు. రెండు లక్షల రూపాయల పైగా ఉన్న బిల్లును చెల్లించి మృతదేహాన్ని తీసుకొని వెళ్లాలని ఆసుపత్రి యాజమాన్యం డిమాండ్ చేసింది. దీంతో ఒక్కసారిగా మృతురాలి కుటుంబ సభ్యులు కంగుతిన్నారు. ఇదేమిటి అని ప్రశ్నించిన కుటుంబ సభ్యులకు ఆసుపత్రి యాజమాన్యం దురుసుగా సమాధానం చెప్పడంతో, బంధువులతో కలిసి ఆసుపత్రి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఆసుపత్రి యాజమాన్యం అడ్డగోలుగా బిల్లులు వేసి చెల్లించాలని ఒత్తిడి చేయటం ఏ మేరకు న్యాయమన్నారు. మూడు రోజులుగా చికిత్స అందించి హార్ట్ ఎటాక్ తో చనిపోయిందని ఇప్పుడు చెపుతున్నారని బాధితులు వాపోయారు. మృతదేహాన్ని తమకు ఇవ్వకుండా దాచిపెట్టి డబ్బులు కట్టాలని డిమాండ్ చేయటం అన్యాయమన్నారు

## మీనాక్షిని మర్యాద పూర్వకంగా కలిసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి , తమిళనాడు ఇంచార్జ్ విశ్వనాథన్ లను మర్యాద పూర్వకంగా కలిసి, స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

## మూడు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయండి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, నవభూమి ప్రతినిధి-** లబ్ధిదారుల వివరాలు గ్రామాల్లో ప్రదర్శించండి ఆర్థిక, వ్యవసాయ శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం రైతు భరోసా పథకంలో భాగంగా మూడు ఎకరాల వరకు లబ్ధిదారులకు వెంటనే నిధులు మంజూరు చేయండి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం ఉదయం ప్రజాభవన్లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామ కృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతుల వివరాలను గ్రామాల్లో ఫ్లెక్సీల ద్వారా ప్రచారం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల పేర్లు అందరికీ కనిపించేలా, గ్రామాల ప్రధాన కూడళ్లలో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు.

## 'ఎస్సెల్బీసీ సొరంగల్‌లో కార్మికుల ప్రాణాలు ప్రచారపర్వంలో సీఎం రేవంత్‌రెడ్డి'



**హైదరాబాద్, ఫిబ్రవరి 28, నవభూమి ప్రతినిధి-** 8 మంది ప్రాణాలు ఎస్ఎల్బీసీ సొరంగంలో కొట్టుమిట్టాడుతుంటే... కాంగ్రెస్ నాయకులు పార్టీ సమావేశానికి వెళ్లారు, ఒక్క మంత్రి కూడా సంఘటనా స్థలం వద్ద ఇప్పుడు లేరంటే ప్రాణాలంటే కాంగ్రెస్ నాయకులకు లెక్కలేదు, కేసీఆర్ హయాంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ ను 11.5 కిమీ తవినప్పుడు ఒక్క ప్రమాదం కూడా జరగలేదు, కేవలం ప్రభుత్వ నిర్లక్షం కారణంగా ప్రమాదం జరిగినట్లు కార్మికులు చెబుతున్నదాన్ని బట్టి అర్థమవుతోంది, మట్టి, రాళ్లు పడుతున్నాయని కార్మికులు చెబుతున్నా ఏం కాదని చెప్పి పని చేయించారు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్ ది పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులు కేసీఆర్ హాయంలో 60 శాతానికి పైగా పూర్తయ్యాయి కేసీఆర్ గారు ప్రభుత్వం నార్లాపూర్ వద్ద పంప్ హౌజ్ ను కూడా ప్రారంభించింది ఇప్పుడున్న ప్రభుత్వం నిజంగా నీళ్లు ఇవ్వాలనుకుంటే 8 టీఎంసీల నీటిని ఎత్తిపోయడానికి వ్యవస్థ సిద్ధంగా ఉంది గత 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో ఒక తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదు, కొడంగల్ - నారాయణపేట్ ఎత్తిపోతల పథకం వల్ల పాలమూరు రంగారెడ్డి కంపోనెంట్స్ తీసివేయడం వల్ల 4.5 లక్షల ఎకరాలకు నష్టం జరుగుతుంది ఈ ప్రాజెక్టుకు బీమా నుంచి కాకుండా జూరాల నుంచి నీటిని తీసుకుంటే మంచిదని ఇంజనీర్లు చెబుతున్నారు కేసీఆర్ ఉన్నప్పుడు సక్రమంగా, సకాలంలో రైతులకు యూరియా లభించేది కానీ ఇప్పుడు ఎందుకు రైతులకు యూరియా అందుబాటులో లేదు ? కేంద్రంతో కొట్లాడి కేసీఆర్ గారు రాష్ట్రానికి ఎంత మేర యూరియా అవసరం అవుతుందో ముందె తెప్పించేవారు టన్నెల్ కరెంటు బిల్లును ప్రభుత్వమే కట్టాలని గతంలో కేసీఆర్ గారు నిర్ణయం తీసుకున్నారు, తక్షణమే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం, మహిళలకు నెలకు 2500, ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, హాస్టళ్లలో కనీసం సరైన భోజనం పెట్టడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన బిడ్డలు చనిపోవడం మొదలైంది, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఫీజు రియింబర్స్ జరగక చదువులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది, అంబేద్కర్ ఓవర్ సిస్ స్కాలర్ షిప్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నరు, మెఘా కృష్ణా రెడ్డి వంటి వాళ్లకు నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం .... ప్రజలను నిర్లక్ష్యం చేస్తోంది, కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దవాళ్లవైపే చూస్తుంది... ప్రజల వైపు కాదు, కుల సర్వేకు సంబంధించి గ్రామాల వారీగా కులాల జనాభాను బహిర్గతం చేయాలి

## మామునూర్ ఎయిర్ పోర్ట్‌కి కేంద్రం గ్రీన్ సిగ్నల్

■ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, నవభూమి ప్రతినిధి-** వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని మంజూరీ చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అనుమతిని మంజూరీ చేస్తూ కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ ద్వారా తెలియజేసినట్లు మంత్రి తెలిపారు. మామునూర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాశ్రయ ప్రాధికార సంస్థ అభ్యర్థనకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. గత పదేండ్లుగా పెండింగ్ లో ఉన్న అడ్డంకిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, బోర్డులో పెట్టి ఇచ్చేలా చేశారు.

దీంతో తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ ఇచ్చారు. ఇప్పుడు ఈ ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించిందని మంత్రి తెలిపారు. ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ ద్వారా తెలిపినట్లు మంత్రి వివరించారు. దీంతో మామునూర్ ఎయిర్ పోర్టు నిర్మాణం మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

విమానాశ్రయ ప్రాధికార సంస్థ , తెలంగాణ ప్రభుత్వం 05.12.2024 మరియు 17.11.2024 తేదీలలో పంపిన లేఖలను ప్రస్తావిస్తూ, హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' జారీ చేసినట్లు లేఖలో పేర్కొందని తెలిపిన మంత్రి అందుకు సంబంధించిన లేఖను విడుదల చేశారు. అంతేకాదు, మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కావాల్సిన 253 ఎకరాల అదనపు భూమిని తెలంగాణ ప్రభుత్వం విమానాశ్రయ ప్రాధికార సంస్థ కి అప్పగించేందుకు ఇంతకు ముందే 205 కోట్ల రూపాయలను విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎయిర్ పోర్టుకు కావాల్సిన అన్ని అనుమతులు రావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

**అదనపు సమాచారం :**

కేంద్ర ప్రభుత్వం - హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ మధ్య ఒప్పందం : హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మించేటప్పుడు కేంద్రంతో.. హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ చేసుకున్న ఒప్పందంలోని క్లాజ్ 5.2 లో 25 సంవత్సరాల లోపల, 150 కిలోమీటర్ల పరిధిలో ప్రస్తుతం అందుబాటులో ఉండి అభివృద్ధి చేసేవి మరియు మరో కొత్త దేశీయ/అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుమతించరాదని ఆనాడు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దీంతో ఈ పరిధిలో రాష్ట్రంలో ఇప్పటి వరకు మరో ఎయిర్ పోర్టు నిర్మాణం జరగలేదు. అయితే, రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభ్యర్థన మేరకు తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అంగీకారం తెలిపింది.

## నాలాల నుంచి మురికి నీరు ఇళ్లల్లోకి చేరకుండా చర్యలు తీసుకోండి

■ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ విజ్ఞప్తి

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ నాలాల నుంచి వరద నీరు, మురికి నీరు ఇళ్లల్లోకి చేరే విధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఈ విషయంలో అధికారులకు ముందే వివరించి నప్పటికీ అవగాహన రాహిత్యంతో నాలల పై స్లాబులు వేస్తున్నారని జగదీష్ గౌడ్ ఆరోపించారు. స్ట్రీట్ నెంబర్ 2 లో నాలా పై పైకప్పు (స్లాబ్) తొలగించి తిరిగి 40 ఫీట్ల వెడల్పుతో పైకప్పు(స్లాబ్) నిర్మిస్తున్నారు దీనివల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహం పెరిగి కాలనీ లోని స్ట్రీట్ నెంబర్ 1, 2 , 3 లో ఉన్నటువంటి ఇళ్లలోకి నాలా లోని మురుగునీరు చేరి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారు. అధికారుల దృష్టికి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ తీసుకోచ్చారు. శుక్రవారం కాలనీ వాసులతో కలిసి మాజీ కార్పొరేటర్ శ్రీ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రాజు ,ఈ ఈ లక్ష్మణ్ లకు కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. నాలాల పై నిర్మాణాలు చేసే ముందు అన్నీ అంశాలు పరిగణలోకి తీసుకొని కాలనీల లోకి మురికి నీరు ప్రవహించ కుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్



చేశారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జాకబ్,రాజు,విశ్వనాథం, కమల్, సత్యనారాయణ, మధు స్వాతి, పుష్పమ్మ , అనిత, నరసమ్మ, ఏమీ నా, లలిత, స్వప్న, ముంతాజ్, లేఖ,అనురాధ,శిల్ప,మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధర్మాజీ గూడెంలో రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

### భక్త భీమయ్య స్వామి సత్తమ్మ అందరూ ఆహ్వానితులే





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ధర్మోజీ గూడెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి రేణుక ఎల్లమ్మ జమదగ్ని వారల కళ్యాణం మూడవ తారీకు సోమవారం నుండి 5వ తారీఖు వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించబడును అన్నదాన కార్యక్రమాలు స్వామివారి ఊరేగింపు భక్తజన సంద్రోహంలో గ్రామ పెద్దల నిర్వహణలో కార్యక్రమం చేయుటకు నిశ్చయించు కుంటిమి అని తెలియజేస్తున్నాము భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనగలరు

## కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు అధికారులను బెదిరించే ధోరణి మార్చుకోవాలి

### నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 28, నవభూమి ప్రతినిధి:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం చేసిన ఆరోపణలు అవాస్తవమని, అంత దౌర్భాగ్య పరిస్థితి పట్ట లేదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం కూకట్పల్లి హౌసింగ్ బోర్డులో పర్యటించిన ఎమ్మెల్యే ప్రజలను చూడగానే ఒక రకమైన అసహనానికి గురవుతున్నాడని, తపన కోపాన్ని అమాయకులైన అధికారులపై అక్కసును వెళ్ళగక్కుతున్నాడని విమర్శించాడు. అధికారులపై ఎమ్మెల్యే ధోరణి ఇలాగే ఉంటే, అధికారులు ఎమ్మెల్యేపై తిరగబడడం ఖాయమన్నారు. పొద్దున నుండి రాత్రి వరకు, పండగ పబ్బాలు అనకుండా, ఎప్పుడూ పిలిస్తే అప్పుడు వస్తున్నందుకు అధికారులు ఎమ్మెల్యేకు చులకన అయ్యారని అన్నారు. ఎలా పడితే అలా తిడితే అధికారుల మనోభావాలు దెబ్బతింటాయని, అధికారులను బెదిరించే ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు

## అనుమానాస్పద స్థితిలో వివాహిత ఆత్మహత్య



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 28, (నవభూమి ప్రతినిధి) :** అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేపీహెచ్ బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కేపి. హెచ్.బి 6వ ఫేస్‌లోని ఎస్.వి.ఎస్ ఎలిగెంట్ అపార్ట్మెంట్ ఫ్లాట్ నెంబర్ 204 లో బండ్ల సునీల్, పూజ శ్రీ దంపతులు కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. వీరికి సుమారు ఏడు సంవత్సరాల కింద వివాహం జరిగింది. అయితే పూజ శ్రీ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కాగా ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే పూజ శ్రీ చెల్లెలు సౌమ్యశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## నల్లగండ్ల జవహర్ నవోదయలో 'సైన్స్ డే'

■ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 28:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల జవహర్ నవోదయ విద్యాలయంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో "సైన్స్ డే" ని నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయం విద్యార్థినీ, విద్యార్థులు అందరూ అనేక రకాల విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన చిత్రపటాలు, వివిధ రకాల ప్రాజెక్టులు ప్రాజెక్ట్ నమూనాలు తయారు చేసి పాఠశాలలో ప్రదర్శనకు ఉంచారు. ప్రిన్సిపాల్ డి.విజయభాస్కర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర ఆచార్యులు ఆచార్య జి.వెంకటయ్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశ వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, సైన్స్ పరిశోధనా కేంద్రాలలో జాతీయ సైన్స్ డేను ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యంతో జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరపు ఉద్దేశ్యం 'అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సైన్స్ ఆవిష్కరణలలో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం' అని అన్నారు. సైన్స్ ప్రజల కోసం, ప్రగతి కోసం అని ఆచార్య వెంకటయ్య పేర్కొన్నారు. నేటి విద్యార్థులు ధూమపానం, మద్యపానం, మాదక ద్రవ్యాల సేవనానికి దూరంగా ఉంటూ సోషల్ మీడియాలో కాలాన్ని వృథా చేసుకోకుండా విలువలతో కూడిన గుణాత్మకమైన విద్యను అందిపుచ్చుకుని ప్రపంచ విద్యార్థులతో పోటీ పడాలని కోరారు. సైన్స్ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న ఈ తరుణంలో ఉన్నత విద్యలో సైన్స్ ను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎంఎస్ మిత్రి, అధ్యాపకులు శ్రీనివాసరావు, బి.రామచంద్రు, ఎం.చౌదరి, ఎం.ఆదినారాయణ రెడ్డి, ప్రసన్న కుమార్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు

## ఎల్‌ఆర్‌ఎస్ ఫీజుపై 25 శాతం రాయితీ

■ మార్చి 31వ తేదీ వరకు దరఖాస్తుదారులకు అవకాశం

■ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 28:** ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లింపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ అవకాశాన్ని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ 2020 స్కీంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. జిహెచ్ఎంసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి శుక్రవారం హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. ఈ హెల్ప్ డెస్క్ కౌంటర్లో జిహెచ్ఎంసి అదనపు సీసీపీ గంగాధర్, జోనల్ సీపీ శ్యాంకుమార్, ఏసీపీ సాయిబాబాలు అందుబాటులో ఉండి ఇక్కడికి వచ్చిన దరఖాస్తుదారుల అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ అనధికార లే ఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు 2020లో రూ.1000 రుసుము చెల్లించిన దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవచ్చని తెలిపారు. ఇందుకు గాను పూర్తి ఫీజును మార్చి 31లోగా చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందన్నారు. దరఖాస్తుదారుల సౌలభ్యం కోసం వారికి తగు సేవలను అందించేందుకు జోనల్ కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ హెల్ప్ డెస్కును ఏర్పాటు చేసినట్లు జడ్సీ ఉపేందర్ రెడ్డి తెలిపారు. ప్రతి నిత్యం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది హెల్ప్ డెస్క్ లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆ సమయంలో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులో పొందుపరిచిన సెల్ నంబర్లకు తదుపరి ఫీజు చెల్లింపు సమాచారం చేరిందన్నారు. దరఖాస్తు పురోగతి, ఫీజు చెల్లింపు సమాచారం, డాక్యుమెంట్ల పరిశీలన సహా ఇతర అంశాలపై ఎటువంటి సందేహాలున్నా జోనల్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చునని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వివరాలకు హెల్ప్ డెస్క్ నంబర్ 9391869141 లో సంప్రదించాలని సూచించారు. హెల్ప్ డెస్క్ లో కొత్తగా ఎటువంటి దరఖాస్తులు స్వీకరించబడవని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు. దరఖాస్తుదారులలో అవగాహన నిమిత్తం పలు ప్రాంతాలలో బ్యానర్లను సైతం ఏర్పాటు చేశామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి తెలిపారు

## పేదవారికి అండగా నిలుస్తున్న వరల్డ్ విజన్ సేవలు అభినందనీయం

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

■ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి







**కాప్రా,ఫిబ్రవరి28,(నవభూమి న్యూస్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ రాజీవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పేద వారికి అండగా నిలుస్తున్న వరల్డ్ విజన్ చేస్తున్న సేవలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.ఆరోగ్య పరంగా ఎలాంటి ఆపద వచ్చిన తన దృష్టికి తీసుకుని రావాలని ఆయన అన్నారు. తన ట్రస్ట్ ద్వారా అనేక సేవ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, సీసీఎస్ ప్రతినిధి పద్మ రెడ్డి, శ్యామ్ సన్, ఎన్జీవో శ్యామల దేవి, రన్ అస్, బీ వీ కృష్ణ, నరేష్, బొల్లం జ్యోతి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చామలకు ఎస్సీ వర్గీకరణ జేఏసీ నేతల సన్మానం



**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 27 (నవభూమి ప్రతినిధి) :** భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, టీపీసీసీ ఎస్సి విభాగం రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్ లు నగరంలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిసన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ చేసినందుకు రాష్ట్రంలో బీసీ కులగణన జరిగినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు పెద్దపీట వేస్తూ ఎస్సీ వర్గీకరణకు చొరవ చూపిస్తూ ఈ రెండు వర్గాలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశానికి ఆదర్శంగా నిలువబోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్**

**18 కి పైగా కంపెనీలు 4 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు, ఎమ్మెల్యే మల్ రెడ్డి ప్రత్యేక చొరవతో జాబ్ మేళా**



**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 27 (నవభూమి ప్రతినిధి) :** స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి యువసేన ఆధ్వర్యంలో మార్చ్ 1 న నిర్వహించే మెగా జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజకుమార్ సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొంగులూరు సమీపంలోని ప్రమిద కన్వెన్షన్ హాల్ లో శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జాబ్ మేళా లో 18 కి పైగా కంపెనీలు 4 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఆయన ప్రత్యేక చొరతో ఎంఆర్ఎఫ్ యువసేన ఆధ్వర్యంలో ఈ మెగా జాబిల నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. విద్యా ర్హత పదవ తరగతి ఆపైన ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేట్స్ అర్హులని తెలిపారు. నిరుద్యోగులు యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిజెపి నాయకులు శేఖర్ యాదవ్,మహేశ యాదవ్‌పై కేసు నమోదు

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 28 ( నవభూమి ప్రతినిధి)-** దుండిగల్ పరిధిలోని సర్వే నెంబర్ 454 ప్రభుత్వభూములో అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం వినియోగంపై ఫిర్యాదు చేసినందుకు వాట్సాప్ కాల్ ద్వారా చంపేస్తాను అనే బెదిరింపుల పై బాచుపల్లి పోలీసులకి ఫిర్యాదు మేరకు మహేష్ యాదవ్ శేఖర్ యాదవ్ మరో ఇద్దరిపై పోలీస్ కేసు కోసం కోర్టు నుంచి లీగల్ ఒపీనియన్ తీసుకొని కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ప్రజాస్తులు పరిరక్షణలో వెనుకకు తగ్గేది లేదని, బెదిరింపులకి భయపడేది లేదని, ప్రభుత్వ భూములు పార్కులు చెరువులు కాపాడమే తమ ధ్యేయమని ఆకుల సతీష్ పేర్కొన్నారు

## మియాపూర్‌లో చెరువుల పునర్జీవానికి చర్యలు

- ఆనంద్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రణాళిక
- పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 28:** మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు తరహాలో మిగతా చెరువుల పునర్జీవం పనులను త్వరలో చేపడతామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. "మిషన్ మియాపూర్" అనే నినాదంతో పిఏసి ఛైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో సిఎస్ఆర్ నిధులతో ది లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహీత ఆనంద్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు, నాయనమ్మ కుంట, రామసముద్రం కుంట, పటేల్ చెరువు, పెద్దకుడి చెరువు, మీదికుంట చెరువుల సుందరీకరణలో భాగంగా స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్,



ఫౌండేషన్ సభ్యులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శుక్రవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని చెరువులను సుజల జలంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. పిఏసి చైర్మన్ గాంధీ సహకారంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా ఆనంద్ మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆరు చెరువుల పునరుద్ధరణ పనులను త్వరలో చేపడుతామని వెల్లడించారు. మురుగు నీరు చెరువుల్లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యుజిడి) నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ సందర్భంగా లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ ను పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులు రామ్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- నూతనంగా నియమితులైన ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌ను కలసిన సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 28, (నవభూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శుక్రవారం గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ప్రదేశ్ కమిటీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్‌చార్జ్ గా నియమితులైన ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఏఐసీసీ కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి డా.



సత్యం శ్రీరంగం ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జాతీయ రాజకీయాలతో పాటు పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గాంధేయ సిద్ధాంతాలతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సీనియర్ నాయకురాలని, పార్టీలో అనేక హెూదాలలో వారు పని చేశారన్నారు. మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా మారనున్నట్లు తెలిపారు.

## వైభవంగా శ్రీ ద్వాదశ భువనేశ్వరి జ్యోతిర్లింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

- కళ్యాణ మహెూత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న పాల్గొన్న బండి రమేష్, గొట్టేముక్కల వెంకటేశ్వరరావులు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 28, (నవభూమి ప్రతినిధి) :**మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి గ్రామ కొత్త శివాలయం లోని శ్రీ ద్వాదశ భువనేశ్వరి జ్యోతిర్లింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కుటుంబ సమేతంగా స్వామి వారి పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి ఊరేగింపు, అగ్ని గుండాల కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా స్వామి వారి పల్లకి సేవ జరిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టు కడియాల రమేష్‌కు ఆత్మీయ పరామర్శ



**కాప్రా,ఫిబ్రవరి28,(నవభూమి న్యూస్):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నమస్తే తెలంగాణ రిపోర్టర్, కాప్రా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఆత్మీయుడు కడియాల రమేష్‌ను శుక్రవారం కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ దొమ్మాటి కిరణతో కలిసి జర్నలిస్టుల బృందం పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

## తోటి మహిళా జర్నలిస్టుకు రూ.14 వేలు ఆర్థిక సహాయం

**ఐక్యతను చాటుకున్న కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు**

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత**



**కాప్రా,ఫిబ్రవరి 28,(నవభూమి న్యూస్):** సహచర మహిళా జర్నలిస్ట్ మమత తండ్రి కన్నయ్య ఇస్త్రారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తోటి విలేకరులు వారికి తోచిన మేరకు మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులు మమత ను మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీ రాజీవ్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ విలేకరులతో కలసి పరామర్శించి రూ.14 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులలో ఒక్కరికి కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ఐక్యతగా ముందుకు వెళ్లడం ఒకరికొకరు సాయం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఆర్థిక సహాయం అందజేతలో కాప్రా ప్రెస్ క్లబ్బులకు సంబందించిన సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నర్సింహులు యాదవ్,దొమ్మటి కిరణ్ కుమార్, గుమ్మడి రోజరాణి,బెల్దే అశోక్, ఏంపల్లి పద్మారెడ్డి, వెంకట్,రామచంద్రమూర్తి,గంగి కృష్ణ,ముత్యం ముకేశ్ గౌడ్,జి.శ్రీనివాస్ రావు,గుమ్మడి హరిప్రసాద్,నిరంత్ గౌడ్,కిర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కొలనును కలిసిన సామ్రాజ్ర లక్ష్మి

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 28:(నవభూమి ప్రతినిధి)** కె ఎస్ఆర్ ఆత్మీయురాలు సామ్రాజ్యలక్ష్మి జన్మదినం సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజల పాల్గొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. కె ఎస్ ఆర్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగుల మధుసూదన్ రెడ్డి



# బ్యాట్మింటన్ నైట్ టోర్నమెంట్

■ **గజ్జి నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహణ**



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 26, 27తేదీల్లో దివంగత గజ్జి. యాదయ్య,రాజమ్మ యాదవ్ జ్ఞాపకార్థం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని తొర్రూరు రోడ్డు భారత్ పెట్రోల్ బంకు సమీపంలో గల ఎస్ వి ఎస్ ఇండోర్ స్టేడియంలో గజ్జి. నర్సిమ్హా యాదవ్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ నైట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. నరసింహ యాదవ్ మాట్లాడుతూ మొదటిసారిగా ఈ టోర్నమెంట్ను ప్రారంభించాము పాల్గొన్న క్రీడాకారులందరినీ అభినందిస్తున్నాను ముమ్ముందు గొప్పగా ప్రపంచ స్థాయిని తలపించే విధంగా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు ఈ ఆటల్లో గెలుపొందిన విజేతలకు గజ్జి నరసింహ యాదవ్ చేతుల మీదుగా లక్ష రూపాయల నగదు పారితోషికంతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమానికి గజ్జి నరసింహ యాదవ్ శ్రీకారం చుట్టి గజ్జి యాదయ్య, రాజమ్మ యాదవ్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గజ్జి బాలు యాదవ్,సునీల్ గౌడ్,మల్కాపురం బాబు,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జోర్కా రాము ముదిరాజ్,మురళి గౌడ్,సుధాకర్ రెడ్డి,కౌశిక్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అభినందన సభ

■ **నల్లగొండ శ్రీనివాస్‌కు అభినందన మందారమాల**

■ **ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన పండితుడు నల్లగొండ శ్రీనన్న**

■ **ప్రత్యేక అతిథిగా: ప్రజాకవి గోరటి వెంకన్న**



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ఈదులకంటి రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఉద్యోగ విరమణ అభినందన సభ నల్లగొండ శీనన్నకు ఘనంగా నిర్వహించాము ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కాశీం ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే అనేక విషయాల మీద వివిధ ప్రాంతాలను సందర్శించిన వ్యక్తి నల్లగొండ శీను అన్న లింగాలలో బుర్రకథలు పాటలు పాడిండు మావో భావజాలం ఉన్న వ్యక్తి ఎంతో అత్యుత్తమమైన స్థానానికి ఎదిగిన వ్యక్తి , అయినా తన సొంత గ్రామమైన లింగాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకునే మనసున్న మహారాజు మీరు ఆయురారోగ్యాలతో నిండా నూరేళ్లు జీవించాలి ఈ సమాజానికి సేవను అందించాలని నా మనస్ఫూర్తిగా మీకు తెలియజేస్తున్న పి ఆర్ టీ యు సంఘ సభ్యులైన శీనన్నకు మన సంఘం మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది నల్లగొండ శ్రీనన్న మాట్లాడుతూ నాకు ఉన్న సమయాన్ని ప్రజాసేవకే ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో అక్కడికి వెళ్తాను ఆ సమస్యల మీద పోరాటం చేస్తాను అని అన్నాడు గద్దర్ వారసునిగా కళా రూపంలో కనపడతానని గుర్తు చేశాడు నా పదవీ విరమణ కార్యక్రమానికి విచ్చేసిన మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో జనార్ధన్ న్యాయవాది లింగస్వామి కుమారస్వామి ప్రసన్నకుమారి మహిళ సంఘం రాష్ట్ర నాయకురాలు సిల్మార్టీ శేఖర్ శ్యామల వెలుగు నాగార్జున కావేటి వెంకట్ రాములు, పూల అశోక్ ,బుడ్డ సత్యనారాయణ,ఉందాడి రాజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బంధుమిత్రులు వివిధ జిల్లాల పాఠశాల నుండి అధిక సంఖ్యలో హాజరు అయినార ని తెలియజేశారు

## చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ

# పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది

■ **లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మన్, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**

■ **చెరువుల పునరుద్ధరణ పనులకు స్థానికులు సహకరించాలి**



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 28, (నవభూమి ప్రతినిధి) :** నగరంలో చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మన్, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. శుక్రవారం హైడ్రా మొదటి విడతగా చేపట్టిన 6 చెరువులలో శుక్రవారం సున్నం చెరువు, కూకట్పల్లి నల్ల చెరువులను హైడ్రా కమిషనర్ సందర్శించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి చెరువుల పునరుద్ధరణ పనులకు సహకరించాలని కోరారు. ఈ బాధ్యతను హైడ్రాకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందని అన్నారు. మిగతా ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో యీ పనిని చేపడుతున్నామన్నారు. స్థానికుల నుంచి కూడా మంచి సహకారం అందడం ఆనందించదగ్గ విషయమని, త్వరలోనే చెరువుల్లో జీవకళ అందరూ చూస్తారని అన్నారు. చెరువుల బఫర్ జోన్లలో ఇంటి స్థలాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం టీడీఆర్ కింద సహాయం అందిస్తుందని చెప్పారు.



ఇప్పటికే నివాసాలున్న ఇళ్లను కూల్చబోమన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ, సుందరీకరణ పనుల్లో ఎక్కడా నివాసాలను తొలగించమని స్పష్టం చేశారు. చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణతో మీ ప్రాంతాలన్నీ ప్రాధాన్యతను సంతరించుకుంటాయి అని అన్నారు. దాదాపు రూ. 58.50 కోట్లతో సున్నం చెరువు, తమ్మిడికుంట, కూకట్పల్లి నల్లచెరువు, ఉప్పల్ నల్లచెరువు, రాజేంద్రనగర్ లోని భమ్రుఖ్ ఉద్దీన్ దౌలా చెరువు, బతుకమ్మ కుంట చెరువులను మొదటి విడతగా హైడ్రా అభివృద్ధి చేస్తున్న విషయం విధితమే. ప్రస్తుతం ఈ చెరువులలో డీ వాటరింగ్ పనులను హైడ్రా చేపట్టిందన్నారు. ముందుగా చెరువుల్లో వున్న వ్యర్థ జలాలను బయటకు పంపి డ్రై చేస్తున్నారన్నారు. వచ్చే జూన్ నాటికి ఈ చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో హైడ్రా ముందుకెళ్తోందన్నారు. నగరంలో చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు సంబంధించి విమోస్ టెక్నోక్రాట్స్ రూపొందించిన డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు), కాన్సెప్ట్‌లను పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు

## ఏఐసిసి జనరల్ సెక్రటరీ మీనాక్షి నటరాజన్‌తో సమావేశం







**హైదరాబాద్ - ఫిబ్రవరి 28 (నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాలలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డిపున్నారెడ్డితెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం గాంధీ భవన్ లో రాష్ట్ర ఇన్చార్జిగా నియమించబడ్డ ఏఐసిసి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటరాజన్‌కు ఆహ్వానం పలుకుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్ వారి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 28:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం. జగద్గిరిగుట్ట డివిజన్ శుక్రవారం వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్ యాజమాన్యం వారు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ జగన్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను సందర్శించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలను పరిశీలించారు.



ఈ కార్యక్రమంలో .స్కూల్ ప్రిన్సిపాల్ నరసింహ . స్థానిక నాయకులు. మల్లేష్ గౌడ్. అరుణ్ రెడ్డి. అప్పల శీను. హనుమంతు. సునీల్ రెడ్డి ప్రవీణ్. పాల్గొన్నారు



## శాస్త్ర పరిశోధన, రహదారి భద్రత ప్రతిజ్ఞ విద్యార్థుల్లో

# విజ్ఞాన శోధన సామాజిక బాధ్యత: లోటస్ ల్యాప్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, నవభూమి ప్రతినిధి-** లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్స్ బోడుప్పల్, దిల్సుఖ్నగర్ బ్రాంచ్ లలో శుక్రవారం రోజు జరిగిన శాస్త్ర పరిశోధన, రహదారి భద్రత ప్రతిజ్ఞ విద్యార్థుల్లో విజ్ఞాన శోధన సామాజిక బాధ్యత లోటస్ ల్యాప్ పబ్లిక్ పాఠశాలలో శాస్త్ర ప్రదర్శనను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు స్వయంగా రూపొందించిన ప్రయోగాలు, మోడల్లను ప్రదర్శించే శాస్త్రానికి సంబంధించిన తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. విద్యార్థులు వివిధ విభాగాల్లో ముఖ్యంగా భౌతిక శాస్త్రం జీవశాస్త్రం రసాయన శాస్త్రం, కంప్యూటర్ సైన్స్, పర్యావరణ పరిశోధనా మొదలైన అంశాల్లో తమ ప్రతిభను చూపించారు. విద్యార్థుల ప్రదర్శనను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఇతర విద్యార్థులు విశేషంగా స్పందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యారత్న ఎన్విరాన్మెంట్ మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ అడ్వైజర్ తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ లయన్ డాక్టర్స్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశోధనాత్మక ఆలోచనలు పెంపొందించేందుకు ఇటువంటి శాస్త్ర పరిశోధనలు ఎంతో ఉపయోగపడతాయి అని వివరించారు. అదేవిధంగా విద్యార్థులలో రహదారి భద్రతపై అవగాహన పెంచేందుకు "సురక్షిత ప్రయాణమే మన లక్ష్యం" అనే నినాదంతో ప్రతిజ్ఞ తీసుకున్నారు. రహదారి నియమాలను గౌరవించడం హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం వేగనిర్ధారణలకు లోబడి ప్రయాణించడం వంటి అంశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించబడింది. అలాగే యువత రహదారి పైన భద్రత నియమాలను పాటిస్తే సమాజంలో మరణాలను ప్రమాదాలను తగ్గించగలరు అని గోపాల్ రెడ్డి గారు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నూతన జ్ఞానం అందించడంతోపాటు సమాజం పట్ల బాధ్యతను కలిగించే ఇలాంటి కార్యక్రమాలు ప్రతి విద్యార్థికి అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీరాలు విద్యార్థులు పాల్గొనడం జరిగింది. మొక్కల యొక్క వివిధ భాగాలను ఇంద్రియ




అవయవాలు నీటి పంపిణీ దారు యంత్రము అగ్నిపర్వతం యాసిడ్ క్షారాలతో మ్యాజిక్ మిక్సింగ్ ఉష్ణ శక్తి కాలిడోస్కోప్ సీతాకోకచిలక జీవిత చక్రం వివిధ శాస్త్రవేత్తల పేర్లు విండ్ మిల్ వివిధ రకాల సూక్ష్మజీవుల రకాలు స్టాటిక్ ఎలక్ట్రిసిటీ బటర్ ఫ్లై యాసిడ్ వర్షం ప్రభావాలు ఫోనోగ్రామ్ మైక్రోస్కోప్ సజీవ నిర్జీవ వస్తువుల గురించి బిందు సేద్యము కిరణజన్య సంయోగ క్రియ ఎలక్ట్రో మాగ్నెటిక్ ఫ్యాన్ ధ్వని ఘన పదార్థాలలో ప్రయాణిస్తుంది రాశులు పెరిస్కోప్ వర్షపు నీటిని హార్వెస్టింగ్ మరియు దాని శుద్ధికరణాలు డ్రోన్ బజార్ గేమ్ వాతావరణం పొరలు నీటిపారుదల వ్యవస్థకు సౌరశక్తి అయస్కాంత శక్తి టార్చ్ ప్రయోగం కొవ్వు పరీక్షలు లీటర్ కాంతి పరమాణువు నిర్మాణం స్పీకర్ మెకానిజం కరెంటు మీద ప్రయోగాలు మొదలగు వీటిని విద్యార్థులు వివిధ రకాల నమూనాలతో ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలో ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఇతర విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఇలాంటి కార్యక్రమాలు ప్రదర్శించడం వల్ల విద్యార్థుల ప్రతిభ గుర్తించడము జరుగుతుంది ఈ కార్యక్రమానికి విచ్చేసిన గోపాల్ రెడ్డి వివరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి సంగి మరియు నాగలక్ష్మి పాల్గొన్నారు









# హైదరాబాద్ గచ్చీబౌలీలో విజ్ఞాన్ వైభవ్ -2025 కార్యక్రమం

### ■ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, నవభూమి ప్రతినిధి-** ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉంది. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. బీడీఎల్, డీఆర్ డీఓ, మిదాని, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయి. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయి. దేశాన్ని రక్షించడంలో మన హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసుకున్నాం. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతి ఏటా లక్షకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళుతున్నారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నాం. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్ధవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యం. స్వాతంత్ర్యానికి ముందు కూడా, తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఎచ్ఎల్, మిదాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయి. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. గతంలో మీతో చర్చించినట్టుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలి.

తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయి. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయి. అందుకోసం మీ సహకారం, మద్దతు అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు మేము ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

# అసైన్డ్‌భూములపై సర్వ హక్కులు కల్పించాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి28, నవభూమి ప్రతినిధి–** 1977 పిఓటి చట్టం పూర్తిగా రద్దుచేసి అసైన్డ్ భూములు కలుగును వారికి ఆ భూములపై వారికే సర్వహక్కులు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ కోరారు. శుక్రవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీలకు అసైన్డ్ భూములపై సర్వ హక్కులు కల్పించాలని కోరారు ఇందిరా పార్క్ వద్ద ఒక్కరోజు నిరాహార దీక్ష చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 లక్షల అసైన్డ్ భూములను దాదాపు 16 లక్షల కుటుంబాలు కలిగి ఉన్నారని వారికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు గత ప్రభుత్వ ఆయాయంలో ల్యాండ్ పోలింగ్ పేరుతో చాలా అసైన్ భూములను తీసుకోవడం జరిగిందని ఆ భూమి తిరిగి ఆయా యాజమాన్లకే ఇవ్వాలని ఆయన కోరారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అసైన్డ్ భూములకు పూర్తి హక్కులను యజమానులు కల్పించారని మన రాష్ట్రంలో కూడా ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పూర్తి హక్కులను అసైన్డ్ భూముల యజమానులు కల్పించాలని ఆయన కోరారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ఇవ్వడంతో ఈసారి నిజం తీసుకుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు శంకర్ రాములు సామ్యూల్, డేవిడ్ సంఘ మహేష్ ఎస్ సి ఎస్ టి ఆరోగ్య వేదిక ఎస్ నానో తదితరులు పాల్గొని ప్రసంగించారు అసైన్డ్ భూములు భూముల యజమానులకు పూర్తి హక్కులు కల్పించాలని నినాదాలు చేశారు

# బొల్లారం రాష్ట్రపతి నిలయంలో సైన్స్ డే నిర్వహణ




**ఆల్వాల్, నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 28 :** రాష్ట్రపతి నిలయంలో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శనకు సైన్స్ ఫెయిర్ కు బయలుదేరిన అల్వాల్ పరిసర ప్రాంతాల విద్యార్థులు ఉదయమునే సైన్స్ కు ఆరాధ్యుడు అయిన సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి బయలుదేరారు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం మర్రి లక్ష్మారెడ్డి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంబంధించిన కాలేజీ బస్సులను వారికి రవాణా సౌకర్యం కల్పించారు మాజీ ఎంబీసీ చైర్మన్ నందిగంట శ్రీధర్ అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ డోలి రమేష్ అనిల్ కిషోర్ గౌడ్ యాదగిరి గౌడ్ పవన్ కుమార్ చరణ్ గిరి శ్రీనివాస్ అరుణ్ మల్లేష్ హనుమంతు రమేష్ స్కూల్ టీచర్స్ మేరీ రాధిక చెన్నయ్య పాల్గొన్నారు

# నేడే ఎంపి ఈటల రాజేందర్ రైతులతో సమావేశం

**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 28:(నవభూమి ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ మార్చ్ శనివారం ఉదయం 12 గంటలకు దుందిగల్ గ్రామానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మరియు జిల్లా బిజెపి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి గ్రామ పంచాయతీ ఆవరణలో రైతులతో సమావేశం కానున్నారు. అసైన్మెంట్ భూములు అన్యాక్రాంతం రైతుల ఆవేదన పై రైతులతో చర్చిస్తారు అందుబాటులో ఉన్న బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ హాజరు కావాలని కోరారు.

# మాజీ మంత్రి హరీష్ రావుపై కేసు



**కుత్బుల్లాపూర్–నవభూమి:** సాక్షులను ప్రభావితం చేస్తున్నారని తనని బెదిరింపులకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ 2 గా హరీష్ రావు ను చేర్చిన బాచుపల్లి పోలీసులు

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలి






**హైదరాబాద్, ఫిబ్రవరి 28, నవభూమి ప్రతినిధి–** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గత పది ఏళ్ళు పాలించిన వారు సంక్షేమ కార్పొరేషన్లను నిర్లక్ష్యం చేశారు. మేం ప్రాధాన్యత రంగంగా భావిస్తున్నాం సబ్సిడీలు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలి స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్స్ తో కలిసి 6,000 కోట్లు. మార్చి 2న వనపర్తిలో సీఎం ప్రారంభిస్తారు. సంక్షేమ పథకాల పంపిణీ ఓ పండుగలా నిర్వహిస్తాం దేశ ఆలోచనను ముందుకు తీసుకుపోయే విధంగా మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి. పెట్టుబడులకు బ్యాంకర్లు సహకరించాలి రాష్ట్రంలో పెట్టుబడుదారులకు అవసరమైన నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, నాణ్యమైన నిరంతరాయ విద్యుత్తు, శాంతిభద్రతలు మంచి వాతావరణం కల్పిస్తున్నాం. ప్రభుత్వ కృషి ఫలితంగా దావోస్ లో 1.80 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాము. సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా ప్రయాణించాలి. బ్యాంకర్లు అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోండి

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం బేగంపేటలో బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగించారు. గత పది సంవత్సరాల పాటు పరిపాలించిన వారు సంక్షేమ కార్పోరేషన్లు అన్నిటిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. సబ్సిడీలు, మర్జిన్ మనీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్స్ తో కలిసి సుమారు 6,000 కోట్ల విలువైన ఉపాధి పథకాలను మార్చి 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తిలో ప్రారంభిస్తారని, స్వయం ఉపాధి పథకాల పంపిణీ, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఓ పండుగలా నిర్వహిస్తుందని తెలిపారు. ఇవి రాష్ట్ర జిడిపిని పెంచుతాయి అన్నారు. రైజింగ్ తెలంగాణలో బ్యాంకర్స్ పాత్ర కీలకమని, ప్రపంచాన్ని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్కిల్ యూనివర్సిటీ, ఐటిఐ ల అడ్వాన్స్మెంట్ ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరులను, రెప్పపాటు కూడా అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా, శాంతి భద్రతలు మంచి వాతావరణం కల్పించి ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితంగా దావోస్ లో 1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పడమే కాదు చేసి చూపామని తెలిపారు. ఈ ఒక్క రంగానికి 52,000 కోట్లు కేటాయించామని తెలిపారు. రెండు నుంచి మూడు నెలల వ్యవధిలోనే రైతు రుణమాఫీ కింద సుమారు 22 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. భారతదేశ చరిత్రలో ఇది ఒక రికార్డు అన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో రైతులతో పాటు బ్యాంకర్లకు మేలు జరిగిందని, సింగిల్ ఖాతా ద్వారా 22 వేల కోట్లు బ్యాంకుల్లో జమ అయ్యాయని, సింగిల్ స్ట్రోక్ తో పెద్ద మొత్తంలో బ్యాంకర్లకు రికవరీ జరిగిందని బ్యాంకర్లు ప్రభుత్వాన్ని అభినందించాలి అన్నారు.

రైతు భరోసా పథకం కింద ఇప్పటికే 11,500 కోట్లు, రైతు బీమా కింద 1,500 కోట్లు, రైతులకు ఉచిత విద్యుత్తు పథకం కింద సబ్సిడీ మొత్తం 11 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా 1,800 కోట్లు, ఇవి కాకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగా వృద్ధి సాధిస్తుందని ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. దేశ ఆలోచనను ముందుకు తీసుకుపోయే కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టినట్టు తెలిపారు. వెయ్యి మెగావాట్లు ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ కంపెనీలతో ఎంఓయూ కుదుర్చుకున్నట్టు వివరించారు. మహిళలను ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ నగరానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు, హైదరాబాదు నగరానికి మూసీ నది మణిహారంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని వివరించారు. మూసీ నదిని పునర్జీవింపజేసి ఆదాయంతో పాటు, పరిసరాల్లో నివసించే వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మూసీ నది అభివృద్ధి క్రమంలో నిర్వాసితులు అయ్యే వారికి బ్యాంకర్లు ఆర్థికంగా చేయూతను అందించాలన్నారు. మూసి నిర్వాసిత మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తాం అన్నారు. ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించినట్టు తెలిపారు. కోటి మంది జనాభా ఉండే హైదరాబాద్ నగరంలో మహిళలకు ఆర్థిక చేయూత ఇస్తాం అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో ఇండస్ట్రియల్, ఫార్మా, హౌసింగ్ క్లస్టర్లు పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తాం అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయితే రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు వెల్లువెత్తుతాయి అన్నారు. ప్రపంచాన్ని ఆకర్షించే ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది అన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఎం ఎస్ ఎం ఇ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు బ్యాంకర్లు ఆర్థిక చేయుత అందించాలి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాలకు పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు, వర్గాలు అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుంది అన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని బడ్జెట్ కు ముందు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. 10 సంవత్సరాల తర్వాత సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది అందుకు అనుగుణంగా బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు.



## జిహెచ్ఎంసి ఎల్ఆర్ఎస్ కోసం కౌంటర్ కౌంటర్‌ను ప్రారంభించిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి






**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి ,ఫిబ్రవరి 28 :** జిహెచ్ఎంసి ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ స్కీమును అల్వాల్ సర్కిల్ వారు సద్వినియోగం చేసుకోవాలని డిసి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో ప్రవేశపెట్టిన స్కీమును ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సూపరిటెండెంట్ స్వామి నారాయణ సిబ్బంది పాల్గొన్నారు

## అల్వాల్ మున్సిపల్ ముగ్గురు పారిశుద్ధ్య కార్మికుల పదవీ విరమణ



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 28 :** అల్వాల్ సర్కిల్ కు చెందిన పరిశుద్ధ కార్మికులు పదవి విరమణగ్రామపంచాయతీ నుండి గ్రేటర్ హైదరాబాద్ వరకు దాదాపు 30 – 35 ఏళ్లు పనిచేసిన మున్సిపల్ కార్మికులు, కే బాలమణి, సి ఆగమ్మ పోచయ్య, కార్మిక నాయకులు రవిచంద్రన్ బి యాదగిరి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ వారికి కావలసిన లబ్ధి ను వారికి అందే చేసే విధంగా పాటుపడాలని డిసి శ్రీనివాసరెడ్డిని కోరారు ఈ కార్యక్రమంలో ఏఎంసి నరసింహారెడ్డి ఏఎంహెచ్వో డాక్టర్ రజిని శానిటేషన్ సూపర్వైజర్ ప్రభాకర్ కార్మిక నాయకులు శేఖర్ మహేందర్ శ్రీనివాస్ దుర్గయ్య రాజు పద్మారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## యఫ్ జాడ్ కార్ కేర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూల శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్: ఫిబ్రవరి 28:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని హెచ్ ఏ యల్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై యఫ్ జాడ్ కార్ కేర్ ను ప్రారంభించారుఅనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ యఫ్ జాడ్ కార్ కేర్ మేనేజ్మెంట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని యువతి, యువకులు నైపుణ్యత ఉన్న రంగాలలోముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమం లో జహంగీర్ భాయ్, మహ మ్మద్ మజారుద్దీన్, సయ్యద్ ఉస్మాన్, మహమ్మద్ షరీఫ్ ఖురేషి, జావిద్ ఖురేషి పాల్గొన్నారు



# ఎంఈఓ వసంత కుమారికి ఘన సన్మానం

- సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎనలేనిది : ఎంపీ ఈటల రాజేందర్
- ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన వసంతకుమారి : మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి





**శామీర్‌పేట, ఫిబ్రవరి 28 (నవభూమి ప్రతినిధి) :** శామీర్‌పేట మండల ఎంఈఓ, తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత కుమారి పదవి విరమణ అభినందన సభ తూంకుంటలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ విచ్చేసి వసంత కుమారుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర వినలేదని అన్నారు. ఉపాధ్యాయులకు పదవీ విరమణ సన్మానాలు సభలు తీపి గుర్తుగా మిగిలిపోతాయని పేర్కొన్నారు. పదవి విరమణ పొందినా తమ శేష జీవితం వృధా కాకుండా సమాజ మార్పు కోసం కృషి చేయాలన్నారు. 36 సంవత్సరాలు ఉపాధ్యాయ రంగంలో సేవలందించి పదవి విరమణ పొందిన వసంత కుమారికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి వసంత కుమారుని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత కుమారి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఐ.విజయ కుమారి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్, పలు పాఠశాల ఉపాధ్యాయులు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, తదితరులు వసంత కుమారుని శాలువాలు, పూల బొకేలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తూంకుంట పాఠశాల విద్యార్థుల పలు నృత్య ప్రదర్శనలు అహుతులను ఎంతగానో అలరించాయి.

# విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో ఉపాధ్యాయులతో పాత్ర ఎంతో కీలకం

- బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 28:(నవభూమి ప్రతినిధి)** కెపి.వివేకానంద్– గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ లో వాగ్దేవి స్కూల్ లో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, పిల్లలు నూతన ఆవిష్కరణలు చేసే విధంగా తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు. సైన్స్ ఫెయిర్ లు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయి : బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్– చింతల్ డివిజన్ లోని టివిఆర్ మోడల్ స్కూల్ నందు "స్పెక్ట్రం –5 పేరుతో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... సైన్స్ ఫెయిర్ లు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతతో పాటు ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ రషీదా రఫీ, నాయకులు చింతల్ అసోసియేషన్ సభ్యులు రవి, మురళి, టెంపుల్ కమిటీ సభ్యులు జగన్నాథం, చంద్రానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, సత్యనారాయణ, పాఠశాల చైర్మన్ టీ.కోటిరెడ్డి, కరెస్పాండెంట్ వి.వి.సుబ్బా రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్ రావు, బి. కోటయ్య తదితరులు పాల్గొన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లో మేధస్సును దోహదం : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చింతల్ డివిజన్ ఐడిపిఎల్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు నిర్వహించిన సైన్స్ ఎక్స్పో కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో సైన్స్ ఎక్స్పో ను ప్రారంభించారు. ఈ సంధర్బంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూవైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లోని మేధస్సును మరింత పెంచుతాయని అన్నారు. పిల్లల్లో మేధాశక్తిని వెలికితీసేలా తల్లిదండ్రులు కృషిచేస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రీజినల్ ఇన్చార్జి పద్మజ, ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి, కో ఆర్డినేటర్లు వెంకట శివ, మురళీ కృష్ణ, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు ఎర్వ సాయి కిరణ్, శశి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్,జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వార్డు సభ్యులు మక్సూద్, అజయ్ ప్రసాద్, నాయకులు తారా సింగ్, చిన్నా చౌదరి, ఆసిఫ్, జునైద్, ప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ సాయిబాబా పాల్గొన్నారు.













# ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ని కలిసి విజ్ఞప్తి అందజేసిన కార్మికులు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 28 :** ఆల్వాల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల మల్గాజగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని కలిసి వారి సమస్యలు తెలియజిసినారు. శుక్రవారం పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను కలిసి ప్రభుత్వానికి కార్మికులకు జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరడం జరిగింది ఇందులో ఔట్సోర్సింగ్ అల్వాల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బిఐ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు పురుషోత్తం మరియు విష్ణువర్ధన్ రెడ్డి సతీష్ జానీ పాల్గొన్నారు

# అల్వాల్‌లో ఘనంగా టైలర్స్ డే దినోత్సవం



**ఆల్వాల్, నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 28 :** కుట్టు మిషన్ కనిపెట్టిన "విలియమ్స్ హెూవే"గారి జయంతి 28 ఫిబ్రవరి, సందర్భంగా "టైలర్స్ డే" ఉత్సవాన్ని మేరు సంఘం తెలంగాణ జోన్ -11, అల్వాల్, వారి ఆధ్వర్యంలో లోతుకుంట లోని వారి కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాపర్తి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్, కోశాధికారి బత్తుల కరణ్, ఉపాధ్యక్షులు మాడిశెట్టి బాలయ్య, మంతాపురం సత్యనారాయణ, రామగిరి గోపాల్, కార్యదర్శులు కీర్తి గణేష్, రాపర్తి కరుణాకర్, కీర్తి సుధాకర్, తెంబర వేణి బాల్ నర్సయ్య, రాచర్ల వినోద్, రామగిరి బిక్షపతి, మంతెన సంతోష్, మరియు మేరు బంధువులు రామగిరి ప్రభాకర్, ఓదెల శంకర్, గంగాపురం శేఖర్, మునిగాల శ్రీనివాస్, మాడిశెట్టి సాయి తేజ, మొలుగూరి శ్రీనాథ్, పొడి శెట్టి క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ టైలర్ల ను శాలువాలతో సన్మానించడం జరిగింది.

# నిజాంపేట్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**(1వ పేజీ తరువాయి)** వారికున్న అనుమతులను పరిశీలించడం జరిగింది. పూర్తిస్థాయిలో ఆధారాలు సేకరించిన తర్వాత చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైడ్రాధికారులు నిజాంపేట, మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు వివిధ పార్టీల నాయకులు ఆకుల సతీష్, జస్వంత్, డాక్టర్ రాజు, అరుణ్ రావు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన పలువురు






**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 28:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు వివాహ వేడుకలు పలు జాతర మహెూత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు పలు ఆహ్వానాలు

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 28:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి వారి గృహంలో జరిగే పలు ఆహ్వాన పత్రికలను అందజేస్తూ ఆహ్వానించారు







# మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: ఎంపి ఈటల రాజేందర్





**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 28:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మల్లన్న జాతర 54వ వార్షికోత్సవ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు జీతయ్య,బాలప్ప,కృష్ణ రావు,రాఘవేందర్ రావు,మహిపాల్ రెడ్డి,దేవేందర్,గిరివర్ధన్ రెడ్డి,శేఖర్ యాదవ్,ర్ఘూన్సీ,శివాజీ,132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,అరవింద్,సతీష్,ఎశ్వంత్,చక్రి,గణేష్,మనోజ్,నాగమని,సోనీ,ఆర్థిక్ యాదవ్,ఈశ్వర్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘానికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 28: (నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లోనిఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 126 జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ - బి సృజన వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సంధర్బంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్మాట్లాడుతూ మైసమ్మ నగర్ బి నూతన సంక్షేమ సంఘం సభ్యులకు నా అభినందనలు. కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘం ఎంతో కీలకమన్నారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ ప్రెసిడెంట్ రుద్ర అశోక్, జగద్గిరి గుట్ట వేంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణు యాదవ్, నాయకులు మెట్ల శ్రీను, ప్రెసిడెంట్ బసప్ప గుప్త, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్, ఉపాధ్యక్షులు రాములు, మాజీ కోశాధికారి సంతోష్, బస్తీ వాసులు పాపిరెడ్డి, హన్మంతు, నాగార్జున, ప్రేమ్ సాయి, చింటు, శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



